నేటి నుంచి మాణిక్యప్రభువుల
## జయంతి ఉత్సవాలు

పరిగి, ఫిబ్రవరి 21: పరిగి మండలంలోని మిట్టకోడూర్ గ్రామంలో గురువారం నుంచి నాలుగు రోజులపాటు మాణిక్య ప్రభువుల జయంతుత్సవాలు నిర్వహిం చనున్నట్లు ఆలయ కమిటీ వారు తెలి పారు. 22వ తేదీ గురువారం సాయంత్రం 7.35 గంటలకు ప్రభువుల పతాకం ఊరేగింపు, అనంతరం పతాకా విష్కరణ, 23వ తేదీ శుక్రవారం ఉద యం 9.15గంటలకు ఆంజనేయ స్వామి పూజ, మాణిక్య ప్రభువుల యజ్ఞం, 24వ తేదీ శనివారం సాయం త్రం 4.14 గంటలకు పల్లకీ సేవ, అనం తరం గంగాస్నానం, 25వ తేదీ ఆదివారం సాయంత్రం 7.15 గంటలకు శ్రీ మాణిక్య ప్రభువుల వారిచే దర్బారు నిర్వహిం చనున్నారు. భక్తులు అధికసంఖ్యలో ఉత్సవాలకు హాజరుకావాలని ఆలయ కమిటీ వారు కోరారు.

## 24 నుంచి ఆత్మలింగం మహరాజ్ జాతర

మర్పల్లి, ఫిబ్రవరి 21 : మండల కేంద్రంలోని ఆత్మతింగం మహరాజ్ జాతర, 25 వ వార్షిక పుణ్యతిథి మహోత్సవ ఉత్సవాలు ఈ నెల 24 నుంచి నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వాహకులు మాణెప్ప బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఉత్సవాల సందర్భంగా శనివారం శిఖర పూజ, గురుపూజ, డోలాహరణం, 25న గురుపూజ, వస్త్రలంకరణ అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులతో భజన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రూ.4.91 లక్షలకు టెంకాయల వేలం

బొంరాస్‌పేట, ఫిబ్రవరి 21 : దుద్యాల మండలం పోలేపల్లి గ్రామంలో ఈ నెల 29వ తేదీ నుంచి వారం రోజుల పాటు నిర్వహించే ఎల్లమ్మ దేవత జాతర బ్రహ్మోత్సవాలలో టెంకాయలు అమ్ముకునేందుకు బుధవారం నిర్వహించిన వేలం పాటలో దేవాలయానికి రూ.4.91 లక్షల ఆదాయం లభించింది. జిల్లా దేవాదాయ శాఖ ఈవో నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంలో పలువురు వ్యాపారులు పాల్గొనగా యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటకు చెందిన శంకర్ రూ.4.91 లక్షలకు టెంకాయల వేలంను దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ రాజేందర్‌రెడ్డి, దేవస్థానం నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### కొత్త సభ్యుల నియామకం

పోలేపల్లి ఎల్లమ్మ దేవాలయం నూతన కమిటీ సభ్యులను ప్రభుత్వం నియమించింది. సభ్యులుగా ఏదుల జయరాం, భ్యాగరి నర్సింహులు, మునికుమార్, కొత్తూరు రాములు, వెంకటయ్య, కుమ్మరి యాదయ్య, ఏదుల నర్సింహులు, లక్ష్మీలను సభ్యులుగా నియమించింది. వీరిలో ఒకరిని ఛైర్మన్‌గా ఎన్నుకోనున్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు

కులకచర్ల, ఫిబ్రవరి 21: అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటామని కులకచర్ల ఎస్ఐ అన్వేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని బొంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దండు వెంకటేశ్ అనుమతి లేకుండా ఇసుకను ట్రాక్టర్‌లో రవాణా చేస్తుండగా పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసునమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవ్వరు కూడా అనుమతి లేకుండా ఇసుకను తరలించరాదని తెలిపారు.

## ఇంటర్నల్ మార్కుల పరిశీలన



ఇంటర్నల్ మార్కులను పరిశీలిస్తున్న ఉపాధ్యాయుల బృందం

బొంరాస్‌పేట, ఫిబ్రవరి 21 : మండ లంలో పదవ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలన కార్యక్రమం కొనసాగుతున్నది. బృందాలుగా ఏర్పడిన ఉపాధ్యాయులు వారికి కేటాయించిన పాఠశాలలకు వెళ్లి మార్కులను పరిశీలిస్తున్నారు. బుధవారం మండలంలోని బొట్లవానితండా గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినుల ఇంటర్నల్ మార్కులను పరిశీలించారు.

**కోర్టు నోటీసు**
**మహారాజశ్రీ Addl. జూనియర్ సివిల్ జడ్జ్ గారి కోర్టులో, షాద్‌నగర్**
**O.S.No.288 OF 2020**

జవాజి అరుణ ... వాదులు
మరియు
జనిగె @ గొల్ల పద్మమ్మ మరియు ఇతరులు ... ప్రతివాదులు

ఇందుమూలముగా జనిగె @ గొల్ల పద్మమ్మ భర్త యాదయ్య, వయస్సు 49 సం॥లు, వృత్తి : వ్యవసాయం, నివాసము: ఇం.నెం. 1-38, కక్కులూరు గ్రామం, షాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా గారికి తెలియజేయునది ఏమనగా, పై తెలిపిన కేసులో మీరు ప్రతివాదులుగా ఉన్నారు. ఎన్ని పర్యాయాలు మీకు నోటీసులు కోర్టు ద్వారా పంపిన మీకు ముట్టడం లేదు. కావున పై కేసును తేది: 26-02-2024 రోజుకు వాయిదా పడినది. కావున ఆరోజు మీరుగాని మీ తరుపున న్యాయవాది కాని పై కోర్టులో ఉ॥ 10-30 ని॥లకు హాజరు కాగలరు. లేనియెడల కోర్టు వారు ఏకపక్ష నిర్ణయము తీసుకోగలరు.
తేది: 21-02-2024
"BY COURT ORDER"
**పాతపల్లి కృష్ణారెడ్డి, జి.సుమతి,** అడ్వకేట్స్
ఇం.నెం.13-191/1, సావర్కర్ (క్రిష్టియన్) కాలని,
షాద్‌నగర్ - 509216, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ
సెల్: 9848346234, 9440791703.

# మహిళా సంక్షేమానికి సర్కారు కృషి



పరిగి: కల్యాణలక్ష్మీ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

### కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, ఫిబ్రవరి 21: మహిళా సంక్షేమానికి సర్కారు కృషి చేస్తున్నదని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పరిగిలోని ప్రజాభవన్‌లో పట్టణానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. పేదింటి యువతుల వివాహానికి సర్కారు సాయంతో ఆయా కుటుంబాలకు భరోసా ఏర్పడుతుందని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, తహసీల్దార్ ఆనంద్‌రావు, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, కౌన్సిలర్లు వెంకటేశ్, శ్రీనివాస్, నాయకులు కృష్ణ పాల్గొన్నారు.

**కులకచర్ల మండలంలో..**

**కులకచర్ల:** పేదలకు కల్యాణలక్ష్మి భరోసా లభిస్తోందని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం కులకచర్ల మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణలక్ష్మితో ఆడపిల్లలున్న పేద తల్లిదండ్రులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, జడ్పీటీసీ రాందాస్‌నాయక్, డీసీసీ అధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్2 అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్, నాయకులు వెంకటయ్యగౌడ్ పాల్గొన్నారు.

# నేడే మణికొండ మున్సిపాలిటీ అవిశ్వాసం

- గోవాలో కౌన్సిలర్ల పోటాపోటీ క్యాంపు రాజకీయాలు
- ఏకపక్షంగా 12మంది అసమ్మతి కౌన్సిలర్లు
- చైర్మన్ వైపు 8 మంది కౌన్సిలర్లు..
- అవిశ్వాసంపై ఎవరి ధీమా వారిదీ..

మణికొండ, ఫిబ్రవరి 21 : మణికొండ మున్సిపల్ చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాసం ఎట్టకేలకు నేడు తేలనున్నది. మూడు వారాలుగా క్యాంపు రాజకీయాలతో ఉత్కంఠత కొనసాగుతున్న అవిశ్వాసానికి సమయం ఆసన్నమైయింది. మరికొన్ని గంటల్లో బలబలాలు తేటతెల్లం కానున్నది. మొత్తం 20 మంది కౌన్సిలర్లకుగాను అందులో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కౌన్సిలర్లు, ఒక్క ఇండిపెండెంట్ కౌన్సిలర్‌తో కలిసి 12మంది మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్‌పై అవిశ్వాసం పెట్టాలని జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకోవడంతో నేడు బలనిరూపనకు అధికారులు ఆహ్వానం పలికారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ బుధవారం పూర్తిచేసినట్లు వెల్లడించారు. నాలుగు సంవత్సరాల పదవీకాలం ముగియనున్న సమయంలో అవిశ్వాసానికి వన్‌థర్డ్ మెజార్టీ నిరూపించుకోవాల్సి ఉండగా.. 13 మంది కౌన్సిలర్లు ఏకపక్షంగా చైర్మన్‌కు వ్యతిరేకంగా ఓటువేస్తేనే చైర్మన్ పదవిని కోల్పోవలసి వస్తుంది. ఇప్పటికే 12 మంది కౌన్సిలర్లు ఏకపక్షంగా ఉండటంతో మరొక్క కౌన్సిలర్ ఎవరూ మద్దతు కూడగడతారన్నది అంతుపట్టడం లేదు. మిగిలిన 8 మంది కౌన్సిలర్లు (చైర్మన్‌తో కలిసి) అంతా మరో క్యాంపునకు తరలివెళ్లారు. ఆ క్యాంపులో నుంచి ఎవరు చైర్మన్ కస్తూరి నరేందర్‌కు వ్యతిరేకంగా ఓటువేస్తారనేది తెలియాల్సి ఉంది. అసమ్మతి కౌన్సిలర్లంతా ఖచ్చితంగా తాము అవిశ్వాసాన్ని నెగ్గితీరుతామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల క్రితం మణికొండ నుంచి 12మంది కౌన్సిలర్లు గోవాలో రోజుకో హోటల్ తిరుగుతూ క్యాంపు రాజకీయాలను కొనసాగిస్తుండగా వారికి పోటీగా గోవాలోనే చైర్మన్ నరేందర్ 8 మంది కలిసి పోటాపోటీ క్యాంపులను నిర్వహిస్తున్నారు.



మణికొండ మున్సిపల్ కార్యాలయం

వీరంతా గోవాలో ఒకరికి ఒకరు తారసపడటంతో అంతా గందరగోళానికి గురైనట్లు తెలిసింది. చివరకు ఎవరూ ఎవరికి మద్దతు పలుకుతారనేది స్పష్టత లేకపోవడంతో అటు చైర్మన్, ఇటు అసమ్మతి ప్రధాన నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. నేడు (గురువారం) ఉదయం 11 గంటలకు 13 మంది కౌన్సిలర్లు కలిసికట్టుగా కౌన్సిల్‌లో హాజరై బలనిరూపన జరిపితే తప్పా అవిశ్వాసం నెగ్గే అవకాశాలున్నాయి. లేదంటే యథాస్థితిలో పాలన కొనసాగడం ఖాయమని అధికారులు తెలిపారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యం



మణికొండ మున్సిపల్ నెక్నాంపూర్ చెరువు వద్ద అధికారులతో కలిసి పర్యటిస్తున్న కమిషనర్ ప్రదీప్‌కుమార్

మణికొండ, ఫిబ్రవరి 21 : ప్రజా సమస్య ల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ప్రజల్లో ఉంటూ సేవలందించేందుకే అధికారులు పని చేస్తున్నారని మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ అన్నారు. బుధవారం అల్కాపూర్ టౌన్‌షిప్, నెక్నాంపూర్ ప్రాంతాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. డీఈ దివ్యజ్యోతి, ఏఈ సాయిప్రవళిక, 8వ వార్డు కౌన్సిలర్ నవీన్‌కుమార్‌లతో కలిసి ఆయా ప్రాంతాలను సందర్శించారు. నెక్నాంపూర్ గ్రామ సమీపంలోని చిన్నచెరువులో పేరుకుపోయిన గుర్రపుడెక్కను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ కోరగా.. వెంటనే కమిషనర్ .. సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గతంలో ఓ ప్రైవేటు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చెరువులో గుర్రపుడెక్కను తొలగించేవారని అందుకు అవసరమైన నిధులను మున్సిపాలిటీ వెచ్చించేదంటూ అధికారులు తెలుపడంతో సదరు నిర్వాహకులను పిలిచి సమస్యను పరిష్కరించాలని కోరారు. హుడా కాలనీలో కొందరు మున్సిపాలిటీకి చెందిన స్థలాలను కబ్జాలు చేస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేయడంతో మున్సిపాలిటీ అధికారులు త్వరలోనే దానిని స్వాధీనం చేసుకుంటారని ప్రజలకు హామీ ఇచ్చారు. అల్కాపూర్ టౌన్‌షిప్ సమీపంలో ఉన్న వంద అడుగుల రహదారి పక్కన వర్షపునీరు వెళ్లే రహదారిని కొందరు వ్యక్తులు మూసి వేస్తున్నారని గుర్తించి సదరు వ్యక్తులపై చర్యలు తీసుకునేందుకు సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులకు సమాచారం అందించి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారని కౌన్సిలర్ నవీన్‌కుమార్ తెలిపారు. మూడేండ్ల క్రితం రహదారి నిర్మాణం కోసం నిధులను మంజూరు చేసినా పట్టించుకోని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. ఇటీవలే మణికొండ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రదీప్‌కుమార్ ప్రజా సమస్యలపై స్పందించి చర్యలకు ఉపక్రమించడంపై కౌన్సిలర్ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి పెద్దపీట



మధురానగర్ కాలనీలో డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ స్రవంతిశ్రీకాంత్‌రెడ్డి

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 21 : ప్రజల సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నట్లు మధురానగర్ వార్డు కౌన్సిలర్ స్రవంతిశ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. బుధవారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు మధురానగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాలనీలో సీసీ రోడ్లు పనులు పూర్తి చేశామని ఎక్కడైన మిగిలి ఉంటే వాటిని పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. తాజాగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వివరించారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ సహకారంలో 23వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని చెప్పారు. వార్డులో తాగునీరు, సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యురాలు కవితప్రసాద్, వార్డు అధ్యక్షుడు గోటూరి పవన్‌గౌడ్, సౌమ్య, జైహింద్‌రెడ్డి, నర్సింహాగౌడ్, గోవర్దన్‌రెడ్డి, అశోక్‌గౌడ్, ప్రభాకర్, వీరేశం, శ్రీశైలం, రాజు, ప్రభాకర్ రెడ్డి, గుంటి రవి పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు పార్టీలు సహకరించాలి

బండ్లగూడ, ఫిబ్రవరి 21: రానున్న పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ నాయకులు సహకరించాలని రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం తన కార్యాలయంలో ఆర్డీవో వివిధ పార్టీల నాయకులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికల్లో నాయకులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమదృష్టికి తీసుకురావాలని సూచించారు.

### ఆర్డీవో, తహసీల్దార్లకు సన్మానం

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 21: ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు ధనుంజయ్ అన్నారు. రాజేంద్రనగర్ ఆర్డీవోగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకట్‌రెడ్డితోపాటు రాజేంద్రనగర్ తహసీల్దార్ బాధ్యతలు చేపట్టిన రాములును కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.





## నెక్నాంపూర్‌లో సమ్మక్క, సారక్క జాతర..

మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నెక్నాంపూర్‌లో ఆనవాయితీగా వస్తున్న సమక్క, సారక్క జాతర బుధవారం మొదటి పూజతో ప్రారంభమయ్యాయి. గ్రామ ప్రజలు తమ గ్రామ దేవతలైన సమ్మక్క, సారలమ్మకు పూజలు చేశారు. వరంగల్‌లోని మేడారం జాతర జరిగే సమయంలోనే ప్రతియేటా ఇక్కడ జాతర జరుపుకుంటున్నారు. మొదటి భోనాలను అమ్మవార్లకు సమర్పించిన భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు.

- మణికొండ, ఫిబ్రవరి 21

# చట్టాలపై అవగాహన అవసరం




సమావేశంలో మాట్లాడుతున్న న్యాయవాది వెంకటేశ్

వికారాబాద్, ఫిబ్రవరి 21: యువత చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చీఫ్ లీగల్ డిఫెన్స్ న్యాయవాది వెంకటేశ్, డిప్యూటీ డిఫెన్స్ న్యాయవాది రాము అన్నారు. బుధవారం వికారాబాద్ పట్టణంలోని తక్షశిల డిగ్రీ కళాశాలలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో మూఢనమ్మకాల పైన అవగాహన కల్పించాల్సిన బాధ్యత యువత పైన ఉందన్నారు. వాహనాలు నడిపే వారు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు ఇచ్చిన ఎడల వారి తల్లిదండ్రులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. బాల్య వివాహాలు చేయకూడదన్నారు. అలా చేసినా, ప్రోత్సహించిన వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రాజశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ భూమయ్య అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మణికొండ, ఫిబ్రవరి 21 : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి లో బుధవారం ద్వాదశ జ్యోతిర్లింగాల శివస్వాముల మహాపడిపూజ మహోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. సురేశ్ గురుస్వామి, రాజన్ మహారాజ్ జ్యోతిర్లింగాల మహాపడిపూజ నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ గొల్ల నాగేశ్‌యాదవ్, మాజీ సర్పంచ్ గొల్ల స్వరూప దంపతుల ఆధ్వర్యంలో శివస్వాములకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. జై శబరీశ్వర భజనమండలి ఆధ్వర్యంలో జంగిరెడ్డి గురుస్వామి భక్తిపాటలతో అలరింపజేశారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మాజీ ఎంపీపీ మల్లేశ్, పార్టీ నాయకులు నర్సింహా, మాజీ ఉపసర్పంచ్ భగవాన్‌సింగ్, శివస్వాములు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి : ఎంపీపీ



కులకచర్లలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, నాయకులు

కులకచర్ల, ఫిబ్రవరి 21 : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తున్నదని కులకచర్ల ఎంపీపీ సత్యహరిశ్చంద్ర అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం నుంచి ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ మొగులయ్య, బ్లాక్ 2 అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ ఆనందం, గ్రామస్తులు వెంకటేశ్, వెంకటయ్య, రాంరెడ్డి, కృష్ణ, రాములు, గోవర్ధన్‌రెడ్డి, మురళి, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు నాణ్యతగా చేపట్టాలి



కొత్లాపూర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న తహసీల్దార్ గణేశ్

మర్పల్లి, ఫిబ్రవరి 21 : సీసీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టాలని ప్రత్యేకాధికారి, తహసీల్దార్ గణేశ్ అన్నారు. బుధవారం మండలంలోని కొత్లాపూర్ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో మంజూరైన రూ.10 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు పనులు పూర్తయిన తర్వాత కట్టలు కట్టి నీళ్లు నింపి క్యూరింగ్ అయ్యేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో టీపీ విష్ణువర్ధన్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పాలన దినోత్సవం



బొంరాస్‌పేట, ఫిబ్రవరి 21 : మండలంలోని తుంకిమెట్ల ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఉపాధ్యాయుల మెప్పు పొందారు. వీరిని హెచ్ఎం ఉమాదేవి, ఉపాధ్యాయులు పరమేశ్వరి, అలివేలు అభినందించారు.

## పోగొట్టుకున్న ఫోన్లు బాధితులకు అప్పగింత



బాధితులకు ఫోన్లను అప్పగిస్తున్న సీఐ నాగరాజు

వికారాబాద్, ఫిబ్రవరి 21 : వికారాబాద్ మండలానికి చెందిన నలుగురు వ్యక్తులకు చెందిన నాలుగు మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టర్ ద్వారా రికవరీ చేసినట్లు వికారాబాద్ సీఐ నాగరాజు తెలిపారు. బుధవారం వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో నలుగురికి పోయిన ఫోన్లను తిరిగి అప్పగించారు. మొబైల్ షాపు యజమానులు, ప్రజలు ఎవరైనా ఫోన్ అమ్మడానికి వచ్చినప్పుడు సరైన రశీదు లేకుండా కొనవద్దన్నారు. అలాంటి ఏదైనా సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
**WANTED**
★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962